క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రంలో 'జన్ భాగీదారీ'



అక్షరాలు, నంబర్లు పరిశీలిస్తున్న చిన్నారులు, తల్లులు

విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని సంజీవయ్య కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో జన్ భాగీదారీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. రోడ్డుపై ఏబీసీడీ అక్షరాలు, నంబర్లు రాసి చిన్నారులు, తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నట్లు కార్యకర్త రాధ తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లక్ష్మి, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో మేలు



సర్వేకు సిద్ధం చేసిన డ్రోన్

పూసపాటిరేగ: భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నవరవిల్లి సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కరరెడ్డి అన్నారు. ఈ మేరకు గ్రామంలో గురువారం డ్రోన్ సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు – భూరక్ష పథకంలో భాగంగా చేపడుతున్న భూముల రీసర్వే వల్ల ఏళ్ల నాటి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్యలు, గ్రామ పెద్దలు, వీఆర్‌ఓ, సర్వేయర్లు పాల్గొన్నారు.

నీట్‌లో మెరిసిన గ్రామీణ విద్యార్థి



కాశ్యప్

పూసపాటిరేగ: మండలంలోని సీహెచ్ అగ్రహారానికి చెందిన బవిరిశెట్టి కాశ్యప్ నీట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచాడు. 599 మార్కులతో 3,855 ర్యాంక్ సాధించాడు. దీంతో కాశ్యప్‌ను తల్లిదండ్రులు రామారావు, శ్రీదేవి, గ్రామస్తులు అభినందించారు.

రూ.10 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



భూమిపూజ చేస్తున్న నాయకులు

గుర్ల: మండలంలోని గూడేం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన వంశీకృష్ణ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షలు విడుదల చేశారని తెలిపారు. ఈ నిధులతో గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి ప్రధాన రహదారి వరకు సుమారు 200 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ ఎజ్జిపరుపు లక్ష్మణరావు, స్థానిక నేతలు తోట తిరుపతిరావు, వరదా ఈశ్వరరావు, రెడ్డి శ్రీను, వాసు, నాని, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ శర్మ గురువారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు శర్మ అమ్మవారిని పుష్పాలు, గాజులతో ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

బొండపల్లి: నెలివాడలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్‌వెల్‌నెస్ కేంద్రం నూతన భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం సాయంత్రం ప్రారంభించనున్నారని ఎంపీపీ చల్లా చలంనాయుడు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

గజపతినగరం మండలంలో..

గజపతినగరం రూరల్: మండలంలోని లోగిశ, కెంగువ గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ కొవ్వాడ కిశోర్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



లబ్ధిదారుతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 48వ డివిజన్ గాజులరేగలోని ముత్యాలమ్మ ఆలయం నుంచి గురువారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఒక్కో కుటుంబానికి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని తెలియజేస్తూ ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలు తెలియజేయగా.. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోలగట్ల ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని చెప్పారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల వల్ల దళారుల బెడద తప్పిందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఇన్‌చార్జ్ కమిషనర్ ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, కనుగుల రాజా, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం

విజయనగరం రూరల్: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మండలంలోని జొన్నవలసలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నాలుగో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలగట్ల, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, సర్పంచ్ కంది రమాదేవి, మండలశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: ప్రజా శ్రేయస్సు కోరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 48వ డివిజన్ గాజులరేగ ప్రాంతంలో డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటి రూపాయలతో ఆస్పత్రి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఆరోగ్య కేంద్రం వల్ల గాజులరేగ ప్రాంతంలో మూడు డివిజన్ల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి హయాంలో నగరంలో ఐదు ప్రాథమిక ఆస్పత్రులు ఏర్పాటయ్యాయని, మరలా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ఏడు ప్రాథమిక ఆస్పత్రులు మంజూరయ్యాయని చెప్పారు. ఇప్పటికే కొత్తపేటలో ఒక ఆస్పత్రిని ప్రారంభించగా.. తాజాగా గాజులరేగలో రెండో ఆస్పత్రిని ప్రారంభించామన్నారు. త్వరలోనే వీటీ అగ్రహారంలో మరో ఆస్పత్రిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. మిగిలిన ఆస్పత్రుల భవనాలు నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా ప్రారంభోత్సవాలను కూడా తామే చేస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డీఎంహెచ్‌ఓ భాస్కరరావు, డీపీఎంఓ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, స్థానిక కార్పొరేటర్లు నడిపిల్లి ఆదినారాయణ, పట్టా ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు కనుగుల రాజా, మధు, ఈఈ కె. శ్రీనివాసరావు, ఎంహెచ్‌ఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం దూరం



సత్కారం పొందిన నాలుగు మండలాల విద్యార్థులతో ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు

- ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల రూరల్: విద్యతోనే పేదరికం దూరమవుతుందని భావించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో నియోజకవర్గస్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. నూతన సంస్కరణలు తీసుకువచ్చి విద్యా ప్రమాణాలను పెంచారని తెలిపారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఇష్టపడేవారు కారన్నారు. కాని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల స్థాయి పెరగడంతో నాణ్యమైన విద్య అందుతోందని తెలిపారు. ప్రస్తుతం ఏ పాఠశాల చూసినా విద్యార్థులతో కళకళలాడుతోందన్నారు. విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకే ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. సత్కారాలు పొందిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆశయాన్ని నెరవేర్చాలని సూచించారు. అనంతరం పదో తరగతి, ఇంటర్‌లో టాపర్లుగా నిలిచిన పది మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, ఎంఈఓలు కృష్ణారావు, రమణమూర్తి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ రాజు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ పద్మలత, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ



జేవీకే కిట్లు అందజేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాసరావు

నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధి తూర్పు మహారాజుపేట(కొండపేట)లోని ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లను 2, 3 వార్డు కౌన్సిలర్లు పైల భారతి, మొయిద శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్ మోహన్‌రెడ్డి సర్కార్ విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి



జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూనాయకుడు సూర్యనారాయణ, తదితరులు

పూసపాటిరేగ: అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి జూనియర్ అసిస్టెంట్ నిరుపమకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిబ్బందికి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కె.కృష్ణమ్మ, ఎల్. శ్రీదేవి, కె. కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోవాలి



కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావు

డెంకాడ: వరి విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న రైతుభరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావు అన్నారు.

మండలంలోని అక్కివరం రైతుభరోసా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్ మొబైల్ ఫేషియల్ యాప్, ఈకేవైసీ నమోదు, తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏడీఏ నాగభూషణం, ఏఓ నిర్మల, వ్యవసాయ సహాయకురాలు గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి విశ్వేశ్వరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఏహెచ్‌ఓ విశ్వేశ్వరరావు

విజయనగరం రూరల్: పాడి రైతులకు మేలు చేసేలా అమలు చేస్తున్న వైఎస్సార్ పశుబీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి ఎ.విశ్వేశ్వరరావు సూచించారు. మండలంలోని దుప్పాడలో వైఎస్సార్ పశుబీమా పథకంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులు, గొర్రెలు, మేకలు అనుకోకుండా మరణిస్తే, పెంపకందారుడికి బీమా వస్తుందని చెప్పారు. అనంతరం పథకం విధి, విధానాలను వివరించారు. కార్యక్రమంలో డీడీ వైవీ రమణ, జొన్నవలస పశువైద్యాధికారి ఎల్.శృతి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

- యునిసెఫ్ కన్సల్టెంట్ జోన్స్



కార్యక్రమంలో మాట్లాడుతున్న జోన్స్

విజయనగరం ఫోర్ట్: బాల్య వివాహాల నిర్మూలనకు సరికొత్త వ్యూహాలతో ముందడుగు వేయాలని యునిసెఫ్ కన్సల్టెంట్ జోన్స్ అన్నారు. గురువారం స్థానిక డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో బాలల సాధికారత, బాల్య వివాహాల నిర్మూలనపై సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. బాల్య వివాహాల రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి బి. శాంతకుమారి, కృష్ణవేణి, డీసీపీయూ అల్లు సత్యనారాయణ, యాళ్ల నాగరాజు, విద్య, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు నామినేటెడ్ పదవులివ్వాలి



ఎంపీ విజయసాయిరెడ్డితో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఆశాజాన్, తదితరులు

విజయనగరం టౌన్: బీసీ – సీలో ఉన్న క్రైస్తవులకు రాజకీయాల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, రాజకీయ ప్రాముఖ్యత కల్పించాలని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షురాలు మాకిరెడ్డి ఆశాజాన్ కోరారు. ఈ మేరకు సిమ్స్ చర్చి ఆవరణలో గురువారం ఆమె మాట్లాడుతూ, ఈ నెల 14న తాడేపల్లిలో నిర్వహించిన ఓ సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసి సమస్యలు వివరించామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఐదు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానాన్ని కేటాయించాలని.. ప్రతి జిల్లాలో ఒక క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, క్రైస్తవులకు ప్రత్యేకంగా శ్మశానవాటికలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా వైఎస్సార్‌సీపీ

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల
- జొన్నవలసలో రాయితీ విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలు అందిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం రూరల్: దుక్కుల నుంచి పంట విక్రయించే వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మండలంలోని జొన్నవలస పీఏసీఎస్ పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాదయాత్ర సమయంలో రైతుల కష్టాలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అన్నదాత సంక్షేమం కోసం వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. రైతుభరోసా కేంద్రాలను పల్లె ముంగిటకే తీసుకువచ్చి రైతులకు సేవ చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో విత్తనాలు, ఎరువుల కోసం రైతులు పట్టణాలు, మండల కేంద్రాలకు పరుగులు తీసేవారని.. ప్రస్తుతం గ్రామాల్లోనే ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతుకు ఏ అవసరం వచ్చినా తామున్నామనే ధైర్యం, నమ్మకం కలిగించామని.. అందుకే క్రమేపీ సాగు విస్తీర్ణం పెరుగుతోందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాము ఇంటింటికీ వెళ్తున్న సమయంలో ప్రజలు పలు సమస్యలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే జొన్నవలస బీసీ కాలనీ వాసులు లో ఓల్టేజీ సమస్యను తెలియజేశారని, వారం రోజుల్లోగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్ మాట్లాడుతూ, జొన్నవలస సొసైటీ పరిధిలోని రైతులకు బంగారం తాకట్టుపై తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస, గాజులరేగ పీఏసీఎస్ అధ్యక్షుడు మధు, జిల్లా వ్యవసాయ అధికారి రమణ, సర్పంచ్ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతుల కోసమే మోడల్ మార్కెట్ యార్డు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- రూ.2.5 కోట్లతో నిర్మించిన మార్కెట్ యార్డు ప్రారంభం



మోడల్ మార్కెట్‌యార్డును ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: రైతుల కోసమే మోడల్ మార్కెట్ యార్డును నిర్మించామని, ఈ మార్కెట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య ఏడెకరాల ప్రభుత్వ స్థలంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్‌యార్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది వరకు చీపురుపల్లి పట్టణంలో మార్కెట్ యార్డు ఉండేదని, దీన్ని విస్తరించాలనే ఉద్దేశంతో చీపురుపల్లి-గరివిడి పట్టణాల కొత్త మార్కెట్‌యార్డుకు ప్రభుత్వ స్థలం కేటాయించామని చెప్పా రు. చాలా వరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయించనున్నామని తెలిపారు.

రూ.17.5 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనానికి శంకుస్థాపన

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత లైబ్రరీ స్థానంలో డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణానికి మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.17.5 లక్షలు మంజూరు చేశామని, ఇంకా నిధులు అవసరమైతే మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీఓ ఎం.అప్పారావు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల ఎంపీపీలు ఇప్పిలి వెంకటనర్సమ్మ, మీసాల విజయలక్ష్మి, తాడ్డి కృష్ణవేణి, పొట్నూరు ప్రమీల, చీపురుపల్లి, గరివిడి, గుర్ల జెడ్పీటీసీలు వలిరెడ్డి శిరీష, వాకాడ శ్రీనివాసరావు, శీర అప్పలనాయుడు, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణు, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.